రెడ్ డ్రెస్‌లో ఫోజులిచ్చిన అందాల భామ శృతిహాసన్


మిగతాది 8లో

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




ఇంకేం మన రాష్ట్రం అమెరికా అయిపోతుందన్న కోరిక ఇలా తీరబోతుందన్నమాట!

సంపుటి : 23 సంచిక : 83 | శనివారం మార్చి 08 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



# కళ్లెదుట జలదోపిడీ

## జరుగుతున్నా స్పందించరా..?

ఇంత మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదు : హరీశ్‌రావు



3ల

# పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు..

## కేంద్రంపై ఒత్తిడికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్: కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిసి మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, ఆర్ఆర్ఆర్ తదితర అంశాలపై విన్నవించారు. 3 లో

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

## ఏప్రీల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం

## పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. 3లో



## రేవంత్ సర్కార్ కొత్త వ్యూహం..

# నిధులు రాబట్టేందుకు

- మార్చి 8న ప్రజాభవన్ లో ఆల్ పార్టీ మీటింగ్
- కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డికి ఆహ్వానం
- స్వయంగా ఫోన్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నిధుల కోసం ఒత్తిడి పెంచడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు కళ్లెం
- ఇలా మునుపెన్నడూ ఆల్ పార్టీ మీటింగ్ పెట్టని కేసీఆర్

కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి07:
రాష్ట్రాభివృద్ధికి నిధులు రాబట్టడంతోపాటు ప్రతిపక్షాల విమర్శలకు కళ్లెం వేసేందుకు సర్కారు సరికొత్త వ్యూహాన్ని ఎంచుకుంది. ఇందులో భాగంగా రేపు ప్రజాభవన్ లో ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్ని పార్టీల ముఖ్యనేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి రావాల్సిందిగా కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు ఫోన్ చేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరవుతున్నారు. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న అంశాలపైనే ఈ మీటింగ్ లో ప్రధానంగా చర్చించనున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోదీని, సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్డు అంశాలపై విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. దీంతో పాటు పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్రానికి చెందిన ఎంపీలు పార్టీలకతీతంగా పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తేలా వ్యూహరచన చేస్తోంది.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

## మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు

## మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి సీతక్క



కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి07:
మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు. కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. 3లో..



# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు



- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి07:
త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు 3లో..

# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

- 5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్
- కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం
- సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం



కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి07:
ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. 3లో..

# బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

- ఈటలను వేధించి ఎందుకు బటయకు పంపారు
- బీసీలపై కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : ఎంపీ రఘునందన్‌రావు



కబురు న్యూస్,సిద్ధిపేట,మార్చి07:
రాజకీయ లబ్ధికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్ప బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 3లో..

# అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



కబురు న్యూస్,ఖమ్మం, మార్చి07:
అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. 3లో..

# తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌లు బదిలీ




కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి07:
తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. బదిలీ అయిన అధికారుల్లో అడిషనల్ డీజీతో పాటు ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు. మిగిలిన 14 మంది ఎస్పీలకు స్థాన చలనం కలిగింది. 3లో..

# సంపాదకీయం

## ఈ అనిశ్చితి పోయేదెలా?



జనవరి 20న గద్దెనెక్కినప్పటినుంచీ అధిక టారిఫ్‌లపై హెచ్చరిస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... చివరికి అందుకు తుది గడువు ఖరారు చేశారు. తమ ఉత్పత్తులపై అధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాలన్నీ వచ్చే నెల 2 నుంచి తమ దెబ్బ కాచుకోవాలని హెచ్చరిక జారీచేశారు. దాదాపు వంద నిమిషాలపాటు అమెరికన్ కాంగ్రెస్‌నుద్దేశించి బుధవారం ఆయన చేసిన ప్రసంగం నిండా ఇలాంటి హెచ్చరికలున్నాయి.ఇప్పటికే చాలా సాధించినట్టు స్వోత్కర్షలున్నాయి. అమెరికా ప్రజల పాలిట తాను ఆపద్బాంధవుడినన్న భ్రమ కూడా ఆయనకు పుష్కలంగా ఉంది. 'నేను విధించబోయే సుంకాలు కేవలం ప్రజానీకం ఉద్యోగాలు కాపాడటానికి మాత్రమే కాదు... ఈ చర్య మన దేశ ఆత్మను కాపాడటానికి కూడా' అని ఆయన చెప్పుకొచ్చారు. సహజంగానే ప్రపంచమంతా ఏప్రిల్ గురించి బెంగపడుతోంది. ముంచుకొచ్చే ద్రవ్యపరమైన అసమతౌల్యతను అధిగమించడమెలాగో తెలియక అయోమయంలో కూరుకుపోతోంది. ఇప్పటికే ట్రంప్ చైనాపై అదనంగా 10 శాతం, మెక్సికో, కెనడాలపై మరో 25 శాతం సుంకాలు ప్రకటించటం వల్ల ఈ ఉపద్రవం ఖాయమని అన్ని దేశాలూ ఆందోళనతో ఉన్నాయి. సుంకాలను ట్రంప్ 'సర్వరోగ నివారిణి'గా భావిస్తున్నారు. మెక్సికో మాదకద్రవ్య ముఠాల నుంచి పెద్ద యెత్తున వచ్చిపడే ఫెంటానిల్ అమెరికాకు పెద్ద సమస్యగా మారింది. అక్రమ వలసలు దీనికి అదనం. వలసలను అరికట్టి, మాదకద్రవ్య ముఠా నాయకుల్ని పట్టి అప్పగించకపోతే 25 శాతం సుంకాలు తప్పవని గత నెల 4న ట్రంప్ హెచ్చరించటంతో కెనడా, మెక్సికోలు ఒక నెల వ్యవధి కోరాయి. మెక్సికో అధ్యక్షురాలు షీన్‌బామ్ వెనువెంటనే అమెరికా–మెక్సికో సరిహద్దుల్లోకి అదనంగా 10,000 మంది సైనికులను తరలించి తనిఖీలు పెంచి వలసలను నియంత్రించారు.దేశంలో ఫెంటానిల్ నిల్వలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేయటంతోపాటు భారీయెత్తున అరెస్టులు చేయించారు. 29 మంది డ్రగ్స్ ముఠా నాయకుల్ని అమెరికాకు అప్పగించారు. కెనడా అధ్యక్షుడు ట్రూడో ఫెంటానిల్ సరిహద్దులు దాటకుండా తనిఖీ వ్యవస్థను ముమ్మరం చేశారు. అయినా ట్రంప్ మనసు మారలేదు.

ఆ రెండు దేశాలపై 25 శాతం అదనపు సుంకాలుంటాయని తన ప్రసంగంలో ప్రకటించారు. త్వరలో జరగబోయే ఎన్ని కల్లో పార్టీ ఓటమి ఖాయమన్న అంచనాలుండటంతో దీన్ని తనకు అనుకూలంగా మలుచుకోవ టానికి ట్రూడో సిద్ధపడ్డారు. అందుకే 'సై అంటే సై' అంటున్నారు. అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించ బోతున్నట్టు ప్రకటించారు.ఇప్పటికే 2,100 కోట్ల డాలర్ల విలువైన సరుకుపై సుంకాలు వడ్డించారు. వివాదం సద్దుమణగకపోతే మరో 8,700 కోట్ల డాలర్ల సరుకుపై ఇది తప్పదని హెచ్చరించారు. షీన్‌బామ్ ఈమధ్యే అధికారంలోకొచ్చారు గనుక ఆమెకు కావలసినంత వ్యవధి వుంది. అందుకే ఎంతో సంయమనం పాటిస్తున్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్ని తలకిందులు చేసే ఈ మాదిరి బ్లాక్‌మెయిలింగ్ కొత్తగా ట్రంప్‌కు పుట్టిన బుద్ధికాదు. అమెరికాలో ఎవరున్నా ఇలాంటి బెదిరింపులతోనే ప్రపంచ దేశాలను దారికి తెచ్చుకున్నారు. 1986%–%89 మధ్య సుంకాలు, వాణిజ్యాలపై సాధారణ ఒడంబడిక (గాట్)కు సంబంధించిన ఉరుగ్వే రౌండ్ చర్చల్లోనైనా, ఆ తర్వాత ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)పై జరిగిన దోహా రౌండ్ చర్చల్లోనైనా అమెరికా వ్యూహం ఇదే.బ్రెజిల్ నుంచి వచ్చిన 4 కోట్ల డాలర్ల దిగుమతులపై వంద శాతం సుంకాలు విధించింది. మన నుంచి వెళ్లిన వస్త్ర దిగుమతులపైనా ఇలాంటి చర్యే తీసుకోబోతున్నట్టు హెచ్చరించింది. దాంతో మేధా సంపత్తి హక్కుల(ఐపీఆర్)పై అమెరికా తీసుకొచ్చిన అన్యాయమైన నిబంధనలకు తలొగ్గక తప్పలేదు. ఆఫ్రికా దేశాలనూ ఇలాగే దారికి తెచ్చుకుంది. అమెరికా అతి పెద్ద మార్కెట్ కావటం వల్ల అత్యధిక దేశాలు దానికెళ్లే ఎగుమతులపై ఆధారపడి వుంటాయి. మన దేశం నుంచి అమెరికాకు వెళ్లే ఎగుమతులు 18 శాతమైతే థాయ్‌లాండ్ నుంచి 17 శాతం, దక్షిణ కొరియానుంచి 16 శాతం ఎగుమతులుంటాయి. అమెరికాకు మెక్సికో ఎగుమతులు ఏకంగా 78 శాతం.తమ సంపద పెంచుకోవటానికి సంపన్న రాజ్యాలు నిరంతరం ప్రయత్నిస్తుంటాయి. భారత్‌తో సహా అనేక దేశాలు సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిపోవటానికి ఏకైక కారణం ఇదే. ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకు లభ్యతకూ, తయారైన సరుకు అమ్ముకోవటానికీ సరిహద్దులు దాటి వెళ్తూ సమయానుకూలంగా విధానాలు మార్చుకోవడం సంపన్న రాజ్యాల నైజం.గతంలో తన మార్కెట్‌ను విస్తరించుకోవటానికి డబ్ల్యూటీవో తీసుకొచ్చిన అమెరికాయే ఇప్పుడు వేరే మార్గానికి మళ్లింది. అయితే ట్రంప్ చర్యల వల్ల అమెరికాలో ద్రవ్యోల్బణం అధికమవుతుంది. సగటు పౌరుల జీవన వ్యయం పెరిగి పోతుంది. వ్యాపారం దెబ్బతిని నిరుద్యోగం ప్రబలుతుంది. ఆర్థిక వ్యవస్థ మందగిస్తుంది. తరతమ స్థాయిల్లో అన్ని దేశాలూ ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనక తప్పదు.80 ఏళ్లుగా ప్రపంచ మార్కెట్లను శాసిస్తూ అతిగా సంపద పోగేసిన దేశమే 'నన్ను అందరూ దోచుకుతింటున్నార'ంటూ పెడబొబ్బలు పెట్టడం ఒక వైచిత్రి. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని బృందం అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తోంది.ఇప్పుడు ఒక్కొక్క దేశం అమెరికాపై ప్రతీకార సుంకాలకు రెడీ అవుతోంది. మున్ముందు కొత్త మార్కెట్ల వెదుకులాట కూడా మొదలవుతుంది. ఇలాకాక దేశాలన్నీ సమష్టిగా వ్యవహరిస్తేనే ఏదో మేర ప్రయోజనం ఉంటుంది. అమెరికాపై ఒత్తిడి పెరిగి సహేతుకమైన పరిష్కారం వీలవుతుంది.

## పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు..

### కేంద్రంపై ఒత్తిడికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకు పార్లమెంట్‌లో ఎంపీలు ప్రస్తావించే విధంగా ప్రభుత్వం వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా ప్రజాభవన్‌లో ఈ నెల 8న (శనివారం) అన్ని పార్టీల ఎంపీల సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది.తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. ఎంపీల సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈమేరకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో రాష్ట్రంలోని అందరు ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి భేటీకి ఆహ్వానించారు.

## ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామకు ఎమ్మెల్సీ ఇస్తే.. పార్టీలో యువతను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

మొదటిపేజీ తరువాయి

ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014–2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గ్జజె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటెలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి.. మరి బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అవకాశం వస్తే బీజేపీలో ఒక మహిళకు ఇచ్చామని గుర్తుచేశారు. మొదటి ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేని ఒకే ఒక కేబినెట్ ఈ దేశంలో ఏదైనా ఉంటే అది కేసీఆర్ కేబినెట్ అని విమర్శించారు. బీజేపీని విమర్శించే ముందుగా బీఆర్ఎస్ చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని చెప్పారు. బీజేపీ వైపు వేలెత్తి చూపించే బదులు ముందుగా బీఆర్ఎస్ నేతలు తప్పులు సరిదిద్దుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు హితవు పలికారు.

## అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం

మొదటిపేజీ తరువాయి

వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌లు బదిలీ

మొదటిపేజీ తరువాయి

– ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూ శర్మ – కరీంనగర్ సీపీగా గౌస్ అలం – ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్ – సూర్యాపేట ఎస్పీగా కె.నరసింహ – హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవలి – కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర – సీఐడీ ఐజీగా ఎన్.శ్రీనివాసులు – రామగుండం సీపీగా అంబర్ కిశోర్ – నిజామాబాద్ సీపీగా సాయిచైతన్య – సంగారెడ్డి ఎస్పీగా సంతోష్ పంకజ్ – వరంగల్ సీపీగా సన్ ప్రీత్‌సింగ్ – నార్కొటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్ – భువనగిరి డీసీపీగా అక్షాన్స్ యాదవ్ – సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్ – కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర – సీఐడీ ఐజీగా ఎన్. శ్రీనివాసులు – నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య – మంచిర్యాల డీసీపీగా భాస్కర్ – పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్

## మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు. 'ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి

ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా..?

మొదటిపేజీ తరువాయి

కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకెళ్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లుండి చూడలేకపోతున్నారని, ఇలాంటి మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం, తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. "బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# నిర్వీర్యమవుతున్న చట్టాలను పరిరక్షించుకోవాలి







## – కార్మిక సంఘం జాతీయ నాయకులు ప్రసాద్...

**కబురు న్యూస్,హైదారాబాద్,మార్చ్ 07 :** కార్పొరేట్ కబంద హస్తాల్లోకి వెళ్లిన మీడియాను, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను రక్షించుకోడానికి ఉధృతంగా జర్నలిస్టు సంఘాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ కార్మిక సంఘ జాతీయ నాయకులు పి. ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్ గా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) చైతన్యవంతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అధ్యక్షతన 'జర్నలిజం- వృత్తి సంఘం' అనే అంశంపై, 33 జిల్లాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులకు ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగిన ఈ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘానికి ఎంతో ఉద్యమ చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం మీడియా రంగంలో వస్తున్న మార్పులపై జర్నలిస్ట్ సంఘం వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మునుముందు జిల్లా, మండల స్థాయిలో సైతం జర్నలిస్టులను చైతన్యపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మీడియా పూర్తిగా బడా కార్పోరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో అక్షర జ్ఞానాన్ని అందించి వేతనాలు పొందిన జర్నలిస్టులు తదనంతరం వార్తలు పంపి టిప్స్ పొందే పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు యాజమాన్యాలు విధించే టార్గెట్స్ కనుగుణంగా యాజమాన్యాలకే జర్నలిస్టులు డబ్బులు ఇచ్చే దుస్థితి ఏర్పడిందన్నారు. యాజమాన్యాల టార్గెట్లతో మండల, డివిజన్ స్థాయిలో పనిచేసే జర్నలిస్టులు బెదిరిపోతున్నారని పేర్కొన్నారు. దీంతో సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందన్నారు. విధి నిర్వహణలో సామాజిక స్పృహతో ముందుకు వెళుతూ పరాయికరణ నుండి బయట పడాల్సిన అవసరం ఉందని సూచించారు. సమాజంలో మళ్లీ పాత్రికేయుల పాత్ర కీలకమైన పరిస్థితులు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని, ఉత్తమ పౌరులుగా జీవించాలని ఆయన సూచించారు.

### మారుతున్న చట్టాలతో జాగ్రత్త –కె.శ్రీనివాస్ రెడ్డి

మారుతున్న చట్టాలతో ప్రతి జర్నలిస్టు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐజేయూ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యమించి జర్నలిస్టుల సంక్షేమం కోసం సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పథకం ప్రకారం మార్చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 44 చట్టాలు ఉండగా 29 చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్ లుగా తెచ్చిందన్నారు. కొత్త చట్టాలు అన్నీ కూడా వేల కోట్ల పెట్టుబడిదారుల యజమానులకు అనుకూలంగా తయారు చేసినవేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కొత్త చట్టాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో సంఘ కార్యకలాపాలను నిబంధనల మేరకు నిర్వహించాలని సూచించారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే మానవీయంగా ఆలోచించి ఖండించాల్సిన బాధ్యత జర్నలిస్టు సంఘాలపై ఉంటుందన్నారు. సంఘ ప్రయోజనం, ప్రతిష్టను దెబ్బతీసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై శ్రీనివాస్ రెడ్డి అవగాహన కల్పించారు. సంఘ బాధ్యుల పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ స్వాగతం పలకగా, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె.రాములు, ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, బి.సంపత్, గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యదర్శులు వి.యాదగిరి, కె.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిరణ్, ఏ.రాజేష్, రాజేశ్వరి, డి.జి.శర్మ, ఎలగందుల రవీందర్, కె. రాజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అహల్య బాయి హెూల్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి... కొంతం వెంకటేశం



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 07** సంస్కృతి సాంప్రదాయాన్ని చిన్న వయసులోనే ప్రపంచానికి చాటి చెప్పిన అహల్యబాయి హెూల్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని తమ జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంతం వెంకటేశం అన్నారు. శుక్రవారం బాన్సువాడ తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వీరవనిత అహల్యబాయ్ వోల్కర్ మూడవ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొంతం వెంకటేశం మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని చిన్న వయసులోని ప్రపంచానికి చాటి చెప్పి, ఔరంగజేబు దేవాలయాలు దోహదం చేసిన వాటిని పునర్నిర్మానించిన గొప్ప మహనీయురాలని, ప్రతి ఒక్కరు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజా గాయత్రి,రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్ ఆర్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్,జిల్లా మహిళా కన్వీనర్ ఉమాదేవి, సంధ్యారాణి, వేద ప్రకాష్, తపస్ మండల అధ్యక్షులు నరసింహ చారి, శ్రీకాంత్ రెడ్డి మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ పురుష సమానత్వానికై పోరాడుదాం... పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పుట్ట లక్ష్మి..



**కబురు న్యూస్,బోధన్ మార్చి 07..** స్త్రీ పురుష సమానత్వానికై పోరాడుదామని, మహిళల పట్ల వివక్షత రూపు మాపుదామని పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పుట్ట లక్ష్మి పేర్కొన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం మార్చి 8 పురస్కరించుకుని మహిళా దినోత్సవ గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పుట్ట లక్ష్మి మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో కూడా మహిళల పట్ల వివక్షత కోనసాగుతుందని, పితృస్వామిక భావాజాలనికి వ్యతిరేకంగా సమ సమాజ స్థాపన కోసం మహిళలు సంఘటిత ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. పని స్థలాల్లో, విద్యా, ఉద్యోగ సంస్థలలో మహిళలపై లైంగిక వేధింపులు నేటికీ కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఆకాశంలో సగం, ప్రపంచంలో సగం, ప్రతి మనిషిలో సగం అయిన స్త్రీ కి సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళ సాధికారిత అనేది ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు హాస్పిటల్ లో నేటికీ లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. ప్రతి ఇంటి నుంచి స్త్రీ పురుషులు సమానం అనే భావనను పేంపోందించే విధంగా తల్లిదండ్రుల నుంచే ఆ కృషి జరగాలని సూచించారు. మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు హక్కుల కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు స్వయంశక్తి సాధించాలి

**కబురు న్యూస్,నిజామాబాద్ మార్చి 07 :** ప్రతి మహిళా అఘాయిత్యాలకు లోనుకాకుండా స్వయంశక్తి సాధించాలని,హింసకు గురైనప్పుడు గృహహింస చట్టం ద్వారా మహిళలకు కావాల్సిన రక్షణ, మనోవృత్తి పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పద్మావతి అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురోగతి వైపు బాటలు వేస్తున్నారని చెప్పారు. తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్సపల్లి లోని కురుమ సంఘం భవన్ లో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పద్మావతి గారు మాట్లాడుతూ మహిళలు పిండ దశ నుంచే దాడులు ఎదుర్కొంటున్నారని, మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలంటే ప్రతి మహిళా విధ్యావంతురాలై ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగివుండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.మహిళలకు సంబంధించిన చట్టాల గురించి (పోక్సో యాక్ట్, భరణం, విడాకులు, గృహహింస చట్టం, వరకట్నం)కు సంబంధించిన పలు చట్టాలపై విద్యార్థినులకు వివరించారు. స్త్రీలకు పురుషులతో




పాటు ఆస్తిలో సమాన హక్కు ఉందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళా ఉద్యోగులకు సత్కారం చేశారు. ఎన్నో త్యాగాలతో, ఎన్నో పోరాటాలతో మహిళలు సాధించుకున్న అనేక హక్కులపై నేడు ప్రపంచ వ్యాప్తంగా దాడి జరుగుతోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ లు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ దాడులను తిప్పికొట్టేందుకు మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్టైందన్నారు. దాడులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. చట్టాలు ఎన్ని తీసుకొచ్చినా పటిష్టంగా అమలు కావడం లేదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మనముందున్న ఏకైక మార్గమన్నారు. ఆ దిశగా మహిళల్లో చైతన్యం, విజ్ఞానం పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు. ఐద్వా జిల్లా సుజాత అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, అర్సపల్లి 15 వ డివిజన్ కార్పొరేటర్ ముంచుకురు లావణ్య నవీన్, విడిసి అధ్యక్షులు తూట్కూర్ నర్సయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శిర్ప లింగం, డాక్టర్ షాబుద్దీన్, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ అమేర్ జన్మదిన వేడుకలు...



**కబురు న్యూస్,బోధన్ మార్చి 07..** బోధన్ మాజీ శాసనసభ్యులు మమ్మద్ షకీల్ అమేర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే షకీల్ అమేర్ పుట్టిన రోజు పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు, కొత్త బస్ స్టాండ్ లో ఆకలితో ఉన్న పేదలకు అన్నం, పండ్లు, మిఠాయిలు, వాటర్ బాటిల్స్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే షకీల్ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ గంగారాం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెర్క రామకృష్ణ, నాగుల రవిశంకర్ గౌడ్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు జాదవ్ ప్రవీణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నరేష్, మైనారిటీ సెల్ పట్టణ మాజీ అధ్యక్షులు అహ్మద్, సాగర్, శంకర్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు

## – జన ఔషధి కేంద్రాల గురించి తగు ప్రచారం చేయండి...
## – డాక్టర్లను కోరిన ఎంపీ అర్వింద్...

**కబురు న్యూస్,నిజామాబాద్ మార్చి 07 :** జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని,దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అది తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ,జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో



మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ,ఎర్రం సుధీర్,పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్,ఇప్పకాయల కిషోర్ ,నిచ్చెంగ్ కృష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కబురు
KABURU TELUGU DAILY
శనివారం మార్చి 08 2025

## హనుమాన్ ఆలయ స్థిర ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరైన పార్టీ ఇంచార్జ్ ఏనుగు



కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 07
బాన్సువాడ మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆంజనేయ స్వామి స్థిర ప్రతిష్ట మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్, బాపురెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రతాప్ సింగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ను ప్రారంభించిన పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్




కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 07
బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను శనివారం పార్టీ మండల అధ్యక్షులు మంత్రి గణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ముఖ్, మార్కెట్ సెక్రెటరీ నరేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భాను గౌడ్, డైరెక్టర్ అక్తర్, నాయకులు వెంకట్ రెడ్డి, గాండ్ల సాయిలు, వెంకట్ గౌడ్, సంజీవులు, ప్రవీణ్ గౌడ్, గంగారం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యం.. డివిజనల్ అధికారి గంగాధర్



కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 07
విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించడంతోపాటు గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలగాకుండా ఉండేందుకు రాష్ట్ర సిఎండి ఆదేశాల మేరకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందని బాన్సువాడ డివిజనల్ అధికారి గంగాధర్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని తాడ్కోల్, బుడిమి, కోనాపూర్, గ్రామాలలో ఐదు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ సంజీవరావు, ఏఈ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "ప్రపంచ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు'

అగమ్యగోచరం మహిళల స్థితి మార్చగలగాలి వారి దుస్థితి.గురజాడ గారి చొరవతో అందల మెక్కె మహిళ ధీలోదాత్తమురాలు ఇందిరమ్మ ఉక్కు మహిళ కోకిలకే రాగాలు నేర్పే గాన కోకిల సరోజనమ్మ ఉర్రూతలూగించే సుమధుర గానంతో జానకమ్మ నింగికేసిదూసుకుపోతున్నారుస్త్రీలు జాతి నివ్వెరపోయేలా చేస్తున్నాయి వారి సేవలు సముచిత స్థానమిచ్చి గౌరవించవలె వారిని కవచమై నిలిచి కాపాడవలె స్త్రీ జాతిని జగన్నాథ రథచక్రాలై కదలాలి అతివలు మణిమకుటాలై వెలగాలి మహిళలు మరువలేనివి కల్పనా చావ్ల ధైర్య సాహసాలు నింగీ నేలను ఏకంచేసె ఆమె విన్యాసాలు వెను తిరిగి చూడలేదు ఘూర్వి దీరత్వం స్ఫూర్తిగా ముందడుగు వేయాలి వారి ఉప్పెనలా ' పొంగింది రుద్రమ శౌర్యం : అపరకాళికలై అంతమొందించాలి క్రౌర్యం.రచనబీ మల్రిపూడి మోహన్ 9395302356.

## రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ ను కలిసిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

కబురు న్యూస్ హైదరాబాద్ మార్చి 07
హైదరాబాదులోని రాష్ట్ర మార్కెటింగ్ కార్యాలయంలో రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ సురేందర్ ను శుక్రవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ యునుస్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజంలో మహిళలు రాణించడం హర్షనీయం











- వృత్తిలో రాణిస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పాటించాలి...
- జిల్లా వైద్య శాఖ అధికారిని రాజశ్రీ ...
- నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా మహిళా దినోత్సవం...

కబురు న్యూస్,నిజామాబాద్ ప్రెస్ క్లబ్, మార్చ్ 07 :
మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ,జర్నలిజంలో కూడా తన వంతు పాత్రను సమర్ధవంతంగా పోషిస్తున్నారని జిల్లా వైద్యశాఖ అధికారిని రాజశ్రీ అన్నారు.నిజామాబాద్ నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ,సమాజంలో మహిళలు,పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో వివిధ రూపాలలో పనిచేస్తూ దూసుకుపోతున్నారన్నారు.జర్నలిజం వృత్తిలో కూడా మహిళలు విశేషంగా రాణిస్తూ ప్రభుత్వాలకు,ప్రజలకు మధ్య వారధిగా నవ సమాజ స్థాపనకు పాటుపడుతున్నారు. వృత్తితో పాటు ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు.మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సక్రమంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ,పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత మాట్లాడుతూ,మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని శ్రీలత అన్నారు.మహిళల పాత్ర లేనిదే సమాజ మనుగడ ముందుకు సాగదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైర శేఖర్,బిజెపి ఫ్లోర్ రీడర్ స్రవంతి రెడ్డి,ప్రెస్ క్లబ్ కోశాధికారి సందీప్,జాయింట్ సెక్రెటరీ మనోజ్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు,మహిళా జర్నలిస్టులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు ప్రయాణించాలి










కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,మార్చ్ 07 :
మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు రావాలని ప్రతిభను కనబరచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తెలిపారు.ఈరోజు నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ,ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మహిళలు ఉన్నత చదువులు చదువుకొని శక్తివంతులై అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు.మహిళల ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి శిక్షణ తీసుకోవాలని జ్ఞానాన్ని పొందాలని సమాజంలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడులు, అత్యాచారాలు నివారణకై చట్టాల మీద అవగాహన పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి కనకదుర్గ గారు,ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఆశా లత గారు,రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ గారు,డిఎల్ఎస్ఎ సెక్రటరీ పద్మావతి,న్యాయమూర్తులు కుష్బూ ఉపాధ్యాయ, చైతన్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వసంతరావు ట్రెజరర్ దీపక్ లైబ్రరీ సెక్రటరీ పిల్లి శ్రీకాంత్ మహిళా న్యాయవాదులు కవితా రెడ్డి, నీరజ,పరిపూర్ణా రెడ్డి, రజిత, మానస,అపూర్వ, రమ, కల్పన, స్నేహ, అంజలి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలో పర్యటించిన సబ్ కలెక్టర్...











కబురు న్యూస్,బోధన్ మార్చి 07..
బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో బోధన్ మున్సిపల్ డిఈ, ఏఈ లతో కలిసి శుక్రవారం పట్టణంలోని ఆయా కాలనీలలో పర్యటించారు. 23వ వార్డులోని శక్కర్ నగర్ ఎన్.ఎస్.ఎఫ్. మైదానం, నర్సరీ లను, 22వ వార్డులోని క్రీడా ప్రాంగణాన్ని, 1వ వార్డు ఆచన్ పల్లి లోని యాదాద్రి ప్లాంటేషన్, ట్రీ పార్క్ లను, ఆటోనగర్ లో గల ట్రీ పార్క్ ను, శక్కర్ నగర్ నుండి తట్టికోట్ కు వెళ్లే దారిలో ఉన్న కల్వర్ట్, సాత్ పూల్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కెనాల్ లో పేరుకు పోయి ఉన్న చెత్తను తొలగించాలని మున్సిపల్ సిబ్బంది కి సూచించారు.

# నిజామాబాద్ పోలీస్ కమీషనరుగా సాయి చైతన్య

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,మార్చి 07 :
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా 2016 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన పోతరాజు సాయి చైతన్యను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సాయి చైతన్య ప్రస్తుతం హైదరాబాద్ లో నార్కోటిక్స్ బ్యూరో డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా గత ఐదు నెలలుగా ఖాళీగా ఉన్న నిజామాబాద్ కు బదిలీ చేశారు.గత అక్టోబర్ 23 వ తేదీన గత సిపి కల్మేశ్వర్ బదిలీ కాగా అప్పటినుండి సింధు శర్మ నిజామాబాద్ ఇంచార్జ్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐపీఎస్ బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.కామారెడ్డి ఎస్పీ,నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సింధు శర్మను ఇంటిలిజెన్స్ విభాగంకు బదిలీ చేశారు.కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్రను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.



# మహిళ ఉపాధ్యాయులకు సత్కారించిన ఉపాధ్యాయులు



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 07**
బాన్సువాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ బృందం మహిళ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ మహిళలను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. సత్యనారాయణ, సంభ్య నాయక్, వేద ప్రకాష్,సాలం, హరిష, సంతోషి, సుజాత, గౌతమి, సంగీత, షబానా ఫిర్దోస్, నజ్మ ఆఫ్ష, హతియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



**కబురు న్యూస్,బోధన్ మార్చి 07..**
బోధన్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం




పట్టణంలోని న్యాయస్థానముల సముదాయ భవనంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి, బోధన్ మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎస్.రవికుమార్ మాట్లాడుతూ స్త్రీ పురుషులు సమానం అనే భావనను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ దేవన్ అజయ్ కుమార్, అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సాయిశివ, ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శేష తల్ప సాయి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ఆర్ కోటేశ్వరరావు, క్రీడా,సాంస్కృతిక కార్యదర్శి,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ పి.సమ్మయ్య, సీనియర్ న్యాయవాది సిహెచ్వి హనుమంతరావు, న్యాయశాఖ మహిళా ఉద్యోగులు, మహిళా న్యాయవాదులు, మహిళా పోలీసులు, న్యాయశాఖ మహిళా సిబ్బంది, న్యాయవాదులు రాఘవేందర్, తర్ల శంకర్, అజయ్ కుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టియూ రుద్రూర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు...





**కబురు న్యూస్,బోధన్ మార్చి 07..**
పీఆర్టియూ రుద్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పీఆర్టియూ రుద్రూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాల్లకు పలు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రుద్రూర్ తహసిల్దార్ తారాబాయి, మండల విద్యాధికారి కట్ట శ్రీనివాస్ ల చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, రుద్రూర్ మండల అధ్యక్షులు విఠల్ రెడ్డి, కార్యదర్శి దస్తగిరి, శిరీష, ప్రకాష్, రమేష్, రాములు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి...

**- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్..**

**కబురు న్యూస్,బోధన్ మార్చి 07..**
అజ్ఞాత సూర్యుడు, ప్రజాపంథా సిద్ధాంతకర్త కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కామ్రేడ్ రవన్న 50 ఏళ్ల తన ఉద్యమ ప్రస్థానంలో ప్రజా ఉద్యమాల కోసం ఎన్నో త్యాగాలు చేశారని పేర్కొన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, గడ్డం వెంకట్రామయ్య,పొట్ల రామనర్సయ్యలతో కలిసి విప్లవోద్యమం నిర్మించడంలో క్రియాశీలక పాత్ర



పోషించాడని అన్నారు. ఖమ్మం,వరంగల్, కరీంనగర్,గోదావరి జిల్లాలలో అటవీ ఉద్యమాన్ని నిర్మించడంలో, ప్రతిఘటన దళాల సంరక్షణ బాధ్యతలు స్వీకరించి, ప్రజా పోరాటాలు తీవ్రతరం చేయుట కోసం కృషి చేశాడని కొనియాడారు. విప్లవోద్యమ నిర్మాణంలో ఎదురైన అతివాద, మితవాద,అవకాశవాద రాజకీయాలను ఎండగడుతూ, సరి అయిన ప్రజాపంథా నిర్మాణం కోసం తీవ్రంగా కృషి చేసాడన్నారు. కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు తో మొదలైన తన విప్లవ ప్రస్థానం తన చివరి శ్వాస వదిలే వరకు కొనసాగించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అలాంటి విప్లవ వీరుని స్మరిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడం కోసం, ఈనెల 9న ఖమ్మంలో పెద్ద సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, పార్టీ నాయకులు సీతారాం, సాయిలు, నారాయణ,శంకర్, ప్రభాకర్, రాములు, పోశెట్టి, సలీం, హైమద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘం దౌర్జన్యం

**- రాత్రికి రాత్రే ఇంటి ప్రహరి కుల్చివేత...**
**- పోలీసులకు పిర్యాదు చేస్తే కుల బహిష్కరణ పేరిట బెదిరంపులు...**
**- రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బాధితులు...**

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్, మార్చి 07 :**
తాము స్వార్జీతంతో ఇతరుల వద్ద కోనుగోలు చేసిన భూమిలో ఇళ్లు కట్టుకుంటే తమపై కుల సంఘం దౌర్జన్యంకు పాల్పడిందని,రాత్రికి రాత్రే ఇంటి ప్రహరీ కుల్చీవేశారని,ప్రశ్నిస్తే కుల బహిష్కరణ చేస్తామని బె దిరించారని భాదితులు వాపోయారు.నిజామాబాద్ రూరల్ మండలం ధర్మారం ( ఎం) గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నిర్మల శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.నిజామాబాద్ రూరల్ మండలంలోని ధర్మారం (ఎం ) గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నిర్మల సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే కుల సంఘానికి



చెందిన కొంతమంది ఈ ఇల్లు ప్రహరీ గోడ మా స్థలంలోకి వచ్చిందని చెప్పడంతో ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఇంటి స్థలాన్ని పరిశీలించి ప్రహరీ గోడ కొంత భాగం సంఘానికి సంబంధించిన స్థలంలోకి వచ్చిందని,ఆ భాగాన్ని తొలగించాలని సూచించగా,ఆ విషయాన్ని ఒప్పుకొని అంగీకరించామని తెలిపారు. కానీ సంఘానికి చెందిన కొంతమంది వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ఎమ్మార్వో సూచించిన స్థలంతో పాటు ఇంటి ప్రహరి గోడను కూల్చివేయడం జరిగిందన్నారు. అడ్డు వెళ్లిన మమ్మల్లి మహిళలని కూడా చూడకుండా బూతులు తిడుతూ, నా కుమారుడిపై దాడికి పాల్పడ్డారని తెలిపారు.ఈ విషయంలో పోలీస్ అధికారులకు పిర్యాదు చేస్తే కుల బహిష్కరణ చేస్తామని బెదిరంపులకు పాల్పడ్డారని వాపోయారు. ఈ విషయంలో డయల్ 100 కు పిర్యాదు చేసిన శుక్రవారం ఉదయం వచ్చి పరిశీలిస్తామని చెప్పారన్నారు. రాత్రి రూరల్ పోలీస్ స్టేషన్ లో లీఖిత పూర్వకంగా పిర్యాదు చేసేందుకు వేళ్లగా స్పంధించలేదని. శుక్రవారం ఉదయం రూరల్ ఎస్సై అందుబాటులో లేకపోవడంతో పోలీసు స్టేషన్ లో అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.మా ఇంటి చుట్టు రాత్రులు కొంత మంది తిరుగుతూ బెదిరిస్తున్నారని,మాకు,మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని జిల్లా అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు.ఆమె వెంట శారద,లీల ఉన్నారు.

# క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

**- మొదటి దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు...**
**- సర్జికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్స్ డాక్టర్ సోమ శ్రీకాంత్...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మార్చి 07 :**
క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని దానిని మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని చివరి దశలో గనుక గుర్తించినట్లయితే సర్జరీల ద్వారా నయం చేయవచ్చని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ ఆంకాలజిస్ట్ సర్జికల్ డాక్టర్ సోమ శ్రీకాంత్ అన్నారు శు క్రవారం జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్స్ అనుబంధ సంస్థ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,జిల్లా కేంద్రానికి చెందిన 55 సంవత్సరాల ఒక వ్యక్తిని తాను




హైదరాబాదులో మౌత్ క్యాన్సర్ తో బాధపడుతూ తన వద్దకు వచ్చారని ఆయన తంబాకు అధికంగా తినేవాడని దీనితో ఆయన నోటిలో పుల్లు ఏర్పడ్డాయని డాక్టర్ కు చూయించకుండా నిర్లక్ష్యం చేయడంతో క్యాన్సర్ కు దారితీసిందని చివరి దశలో తనను సంప్రదించినప్పుడు ఎడమవైపు దవడను పూర్తిగా తొలగించి ప్లాస్టిక్ సర్జరీ చేసి ఛాతి భాగం నుండి కండరాలను తొలగించి ముఖం పైన అతికించడంతో సంవత్సర కాలంగా చికిత్స పొందుతున్నాడని చివరి దశలో ఉండడం వలన అట్టి క్యాన్సర్ కణాలు పూర్తిగా చనిపోకపోవడంతో కీమోతెరపి చేయడం జరిగిందని సదరు రోగిని చూపించారు అనంతరం క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డవారు భయపడవద్దని ప్రారంభ దశలోని డాక్టర్ను సంప్రదించినట్లయితే అధునాతన పరికరాలతో క్యాన్సర్ చికిత్సను నయం చేయవచ్చని తెలిపారు. రోగికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చికిత్స అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి అనుబంధ సంస్థ మేనేజరు నర్సింహా రెడ్డి, శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**- 652మంది విద్యార్థులు గైర్హాజరు...**
**- ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ...**

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,సెప్టెంబర్ 07 :**
ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.652 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు.జిల్లాలో మొత్తం 18,649 మంది విద్యార్థులకు గాను17,997 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 96.5 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు.ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం డిప్యూటీ సెక్రటరీ లు యదగిరి, ఖాదర్ షరీఫ్ లు ధర్పల్లి లో రెండు పరీక్ష కేంద్రాలు, భీంగల్ లోని రెండు పరీక్ష కేంద్రాలు,మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి సమీక్షించారు.నిజామాబాద్ పట్టణంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్ లో ప్రశ్న పత్రాల నిక్షిప్తం చేసిన విధానం పరిశీలించి కస్టోడియన్ ప్రశ్న పత్రాల పంపిణీ ని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ పరిశీలించారు.జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు,హై పవర్ కమిటీ, బల్క్ అధికారి,కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని కంటేశ్వర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు ఏ,బి కేంద్రాలను, దాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిబపూలే జూనియర్ కళాశాల, మక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందిపేట్ లోని మోడల్ జూనియర్ కళాశాల, ఐలాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, సిఎస్ఐ జూనియర్ కళాశాల, నిర్మల హృదయ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు.
పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 5 పరీక్ష కేంద్రాలను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 21 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

# సినీప్రియులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్


– రూ.200లకే సినిమా టికెట్లు పరిమితం



కబురు సినిమా మార్చి07: సినిమా ప్రియులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో సినిమా టికెట్లను రూ.200కే పరిమితం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఆ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య కీలక ప్రకటన చేశారు. 2025-26కు సంబంధించిన కర్ణాటక బడ్జెట్‌ను నేడు ప్రవేశపెట్టారు. రూ.4,08,647 కోట్ల బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలు, సినిమా ప్రమోషన్స్, మహిళా సాధికారికత వంటి అంశాల గురించి ఈసారి బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో సినీ రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలను ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్స్ థియేటర్లలో సినిమా టికెట్ ధరను రూ.200కే పరిమితం చేస్తున్నట్లు చెప్పారు. సామాన్యులకు కూడా సినిమాను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా కన్నడ సినిమాల ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ని కూడా తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురానున్నట్లు సీఎం ప్రకటించారు.


# పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నాగచైతన్య దంపతులు

## హనీమూన్‌కు వెళ్లిన చైతన్య,శోభిత..ఫొటోలు వైరల్



కబురు సినిమా మార్చి07: 'తండేల్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగ చైతన్య ప్రస్తుతం తన పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. పెళ్లి అయిన అనంతరం తొలిసారి తన భార్య శోభితా ధూళిపాళ్లతో కలిసి ఇంటర్‌నేషనల్ ట్రిప్ యూరప్ వెకేషన్‌కు వెళ్లగా.. ఇందుకు సంబంధించిన ఫొటోలను శోభితా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇద్దరి కలిసి ఫుడ్ తింటున్న ఒక ఫొటోను పోస్ట్ చేయడంతో పాటు దీనికి 'వైబ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం వైరలవుతున్న ఈ ఫొటోను మీరు చూసేయండి. సమంతతో విడాకుల అనంతరం చైతూ శోభితాతో ప్రేమలో పడిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న ఈ జంట డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహం చేసుకున్నారు. అయితే పెళ్లి అయిన అనంతరం నాగ చైతన్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో ట్రిప్ వెళ్లకుండా సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసింది ఈ జంట. ఇప్పుడు సినిమాల నుంచి విరామం తీసుకున్న చైతూ తాజాగా హనీమూన్ ట్రిప్ వెళ్లినట్లు తెలుస్తుంది. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవల తండేల్‌తో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన చైతూ ప్రస్తుతం విరుపాక్ష దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో ఒక సినిమా చేయబోతున్నాడు. మైథాలాజికల్ సైన్స్ ఫిక్షన్‌గా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కనుంది.

# నా ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయింది : సంగీత దర్శకుడు ఇమ్మాన్



కబురు సినిమా మార్చి07: నేషనల్ అవార్డు విన్నర్, ప్రముఖ తమిళ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయ్యింది. ఈ విషయాన్ని ఇమ్మాన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన అభిమానులకు తెలియజేశాడు. నా అధికారిక ఎక్స్ ఖాత హ్యాక్‌కి గురైంది. హ్యాకర్ నా ఖాతాకు సంబంధించిన ఈమెయిల్, పాస్‌వర్డ్‌ను మార్చాడు అలాగే గత 24 గంటల్లో నా ఖాతా నుంచి పోస్ట్‌లు పెట్టాడు. నేను ప్రస్తుతం 'ఎక్స్' సపోర్ట్ కోసం సంప్రదించాను. నా ఖాతాను వీలైనంత త్వరగా తిరిగి పొందేందుకు వేగంగా పని చేస్తున్నాను. నేను గత 20 సంవత్సరాలుగా సంగీత రంగంలో ఉన్నాను. అందువలన నా విశ్వసనీయత అలాగే నా అనుచరులతో ఉన్న రిలేషన్ నాకు చాలా ముఖ్యం. హ్యాకర్ ఏదైన పోస్ట్ పెట్టి తప్పు దారి పట్టించే అవకాశం ఉంది. కాబట్టి నా ఖాతా నుండి వచ్చే ఏవైనా అనుమానాస్పద పోస్ట్‌లు లేదా సందేశాలను ప్రస్తుతానికి పట్టించుకోవద్దని అందరినీ కోరుతున్నానంటూ ఇమ్మాన్ వెల్లడించాడు. నేను ఎక్స్ (ట్విట్టర్) ను తక్షణ చర్య తీసుకోవాలని, నాకు ఖాతా యాక్సెస్ తిరిగి పొందడంలో సహాయం చేయాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను. నా ఖాతా మళ్లీ తిరిగి వస్తే మీకు అప్‌డేట్ చేస్తానని ఇమ్మాన్ వెల్లడించాడు.


# రెడ్ డ్రెస్‌లో ఫొజులిచ్చిన అందాల భామ శృతిహాసన్



కబురు సినిమా మార్చి07: అందాల ముద్దుగుమ్మ స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ.తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.

# అంచం అప్సరసే..

## వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో అదరగొడుతున్న సోనమ్‌కపూర్



కబురు సినిమా మార్చి07: ఈ మధ్య హీరోయిన్స్ సోషల్ మీడియలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తమ అభిమానులతో ముచ్చటిస్తున్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ కు వరస ఫొటోషూట్స్‌తో మంచి కిక్కి ఇస్తున్నారు. ఈ క్రమలోనే బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ కూడా తన అందచందాలతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో తన అందాలతో మతిపొగొడుతుంది. మరి వాటిపై ఓ లుక్ వేద్దాం పదండి! బాలీవుడ్ బ్యూటీ సీనియర్ స్టార్ హీరోయిన్, సోనమ్ కపూర్ గురించి, ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2007లో సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా అనే సినిమా ద్వారా బాలీవుడ్ వెండితెరపైకి అడుగు పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అనిల్ కపూర్ కుమార్తె అయిన ఈ బ్యూటీ అనతి కాలంలోనే వరసగా సినిమాలు చేస్తూ, స్టార్ స్టేటస్ అందుకుంది. తన నటన, అందంతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తన అందంతో కుర్రకారును మాయ చేస్తుంటుంది. వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో సోనమ్ కపూర్ అదిరిపోయిందంటూ తన ఫ్యాన్స్ నెట్టింట కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కాగా, మీరు కూడా ఈఫొటోస్ పై ఓ లుక్ వేయండి మరి.

# దిల్‌రుబాకు మీ మాజీ ప్రేయసితో వెళ్లకండి : కిరణ్ అబ్బవరం



కబురు సినిమా మార్చి07: 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నటుడు కిరణ్ అబ్బవరం మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మార్చి 14, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలకు వారం కూడా లేకపోవడంతో తాజాగా చిత్రబృందం ట్రైలర్ వేడుకను నిర్వహించింది. ఈ వేడుకలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ”దిల్ రూబా సినిమాకి వీలైతే మీ లవర్‌తో, కొద్దిగా కష్టంగా ఉంటుంది కానీ మీ ఎక్స్‌తో సినిమాకి వెళ్ళండి. బయటికి వచ్చేటప్పుడు మీరు మీ లవర్, మీ ఎక్స్ ముగ్గురూ చాలా హ్యాపీగా ఫ్రెండ్‌షిప్‌తో బయటికి వస్తారు అంటూ చెప్పుకోచ్చాడు. ఎక్స్ మీద మనకు ప్రేమ పోవచ్చు కానీ ఫ్రెండ్‌షిప్ అలానే ఉంటుంది. అందుకే ఈ సినిమాను వారితో కలిసి చూడండి అంటూ” చెప్పుకోచ్చాడు. అయితే కిరణ్ కామెంట్లపై నెటిజన్లు వింతంగా స్పందిస్తున్నారు. మా ఎక్స్ భర్తను కిరణ్ ఒప్పిస్తాడా అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# కంఫర్ట్ లేదన్న ఫొటోలు తీస్తారా..?



కబురు సినిమా మార్చి07:
– జర్నలిస్టులపై రుక్సార్ థిల్లాన్ ఆగ్రహం

టాలీవుడ్ యువ నటి రుక్సార్ థిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం “రన్ ఆంటోని”తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ థిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ” రుక్సార్ చెప్పుకోచ్చింది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com